
www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 04 సంచిక : 033 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com సోమవారం 18 - 05 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Guntur,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool




మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు

# భారత్ చేతిలో కిల్లర్ మిస్సైల్...

## చైనా నౌక ఫ్యూజియాన్ ను నిమిషాల్లో ధ్వంసం చేయగలదు!

- భారత్ అమ్ములపొదిలో 'ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కిల్లర్' క్షిపణి
- గంటకు 12,000 కిలోమీటర్ల వేగం, 1,500 కిలోమీటర్ల దాడి పరిధి
- చైనాకు చెందిన అత్యాధునిక ఫూజియన్ క్యారియర్‌ను సైతం ధ్వంసం చేయగల సామర్థ్యం
- డీఆర్‌డీఓ అభివృద్ధి.. త్వరలో నౌకాదళంతో యూజర్ ట్రయల్స్ ప్రారంభం
- హిందూ మహాసముద్రంలో గణనీయంగా పెరగనున్న భారత సైనిక శక్తి




**ఢిల్లీ :** రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ మరో భారీ ముందడుగు వేసింది. శత్రు దేశాల భారీ యుద్ధ నౌకలను, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లను సైతం సముద్రంలోనే జలసమాధి చేయగల అత్యంత శక్తివంతమైన హైపర్‌సోనిక్ క్షిపణిని అభివృద్ధి చేసింది. దీనిని 'ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కిల్లర్'గా అభివర్ణిస్తున్నారు. హిందూ మహాసముద్రంలో చైనా కదలికలకు చెక్ పెట్టేలా దీనిని రూపొందించడం విశేషం. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఈ లాంగ్ రేంజ్ యాంటీ-షిప్ హైపర్‌సోనిక్ - మిగతా 2 లో

## 25 ఏళ్ల తర్వాత సీఎం నివాసానికి సీఎం... బెంగాల్‌లో ఆసక్తికర పరిణామం

- పాతికేళ్ల తర్వాత బెంగాల్ సీఎం అధికారిక నివాసానికి మారే అవకాశం
- బీజేపీ సీఎం సువేందు అధికారి కోసం 'సౌజన్య' భవనాన్ని సిద్ధం చేస్తున్న అధికారులు
- జ్యోతి బసు తర్వాత బుద్ధదేవ్, మమత తమ సొంత ఇళ్లలోనే నివాసం
- భద్రతా కారణాల దృష్ట్యా సువేందు కోసం కొత్త నివాసం ఎంపిక
- మమత ప్రారంభించిన భవనమే ఇప్పుడు సువేందు నివాసం



**ఢిల్లీ :** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకోనుంది. సుమారు 25 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం... యూనిట్-3లో ఎగసిపడిన మంటలు

- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం
- టర్బైన్ వద్ద చెలరేగిన మంటలు
- ఆయిల్ లీకేజీ వల్లే ప్రమాదమని ప్రాథమిక నిర్ధారణ
- ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- ఘటనపై అంతర్గత విచారణకు ఆదేశం



**హైదరాబాద్ :** నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్క సారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. - మిగతా 2 లో

# గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయి

- పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్
- ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు
- నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ
- బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్




**హైదరాబాద్ :** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్య క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమా రుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా మొదటిసారి - మిగతా 2 లో

## బండి భగీరథ్ అరెస్ట్.. కేంద్రానికి సంబంధం లేదు: కిషన్ రెడ్డి




- పోక్సో కేసులో బండి భగీరథ్ అరెస్ట్
- ఇప్పటికే సరెండర్ అయ్యాడన్న కిషన్ రెడ్డి
- ఇక చర్చించాల్సిన అవసరం లేదని వెల్లడి
- రాష్ట్ర పోలీసులే చూసుకుంటారని స్పష్టీకరణ

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్ట్ కావడంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించారు. భగీరథ్ ఇప్పటికే సరెండర్ అయ్యాడని గుర్తుచేశారు. ఇక దానిపై చర్చించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.




## 3 నెలల పాటు ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత

- మూడు నెలల పాటు ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత
- ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల దృష్ట్యా నిర్ణయం
- నాగోల్ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు ఉప్పల్ భగాయత్ మీదుగా మళ్లింపు

**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని ఉప్పల్ రింగ్ రోడ్‌ను మూడు నెలల పాటు మూసివేయనున్నారు. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల దృష్ట్యా రేపటి నుంచి రింగ్ రోడ్ మూతపడనుంది. హైదరాబాద్ ఉప్పల్ రింగ్ రోడ్డు మీదుగా - మిగతా 2 లో

## నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని




- డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని
- అట్రాసిటీ కేసులో హైకోర్టు షరతులతో కూడిన ఆదేశం
- విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్ స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఇప్పటికే ఏసీబీ కేసుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి

## వితంతువులకు శుభవార్త.. ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు




ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు
కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు

వితంతువులకు కొత్తగా పెన్షన్లు
త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం

## అమరావతిలో క్వాంటం-సెక్యూర్ టెస్ట్ బెడ్.. దేశంలోనే తొలిసారి



- ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ వేదికగా పరిశోధనలు
- సైబర్ రక్షణ పరిష్కారాలకు కేంద్రంగా అమరావతి
- మేకిన్ ఇండియా సాంకేతికతలకు ఈ ప్రాజెక్టుతో ఊతం

**అమరావతి :** దేశంలోనే తొలి క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ అమరావతిలో ఏర్పాటు కానుంది. ఈ సరికొత్త ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా ఆయన 'ఎక్స్' వేదికగా ఈ విషయాలు వెల్లడించారు. భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సి-డాట్, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలో ఈ టెస్ట్ బెడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్లకు అమరావతి ఇకపై కేంద్ర బిందువుగా మారుతుందని - మిగతా 2 లో

# ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దేశాల భవిష్యత్తుకు కీలకం

## భవిష్యత్తును శాసించే సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాల నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు

- ఏపీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశం : సీఎం చంద్రబాబు
- ప్రపంచస్థాయి క్వాంటం వ్యవస్థ దిశగా మరో ముఖ్యమైన అడుగు
- దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు
- ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పోస్టు




**అమరావతి :** ప్రపంచ టెలీకమ్యూనికేషన్, సమాచార సమాజ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య మంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ స్థితిస్థాపకత దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని ఈ దినోత్సవం మనకు గుర్తుచేస్తోందని ట్వీట్ చేశారు. ఏప్రిల్ 14న 'క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్' ప్రారంభోత్సవం తర్వాత, అమరావతి క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు, దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచ స్థాయి - మిగతా 2 లో

# సంపాదకీయం

## వైదేశిక నీతిపై బెంగాల్ నీడలు

పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఫలితం దేశీయ రాజకీయాలను మలుపు తిప్పడంతో పాటు భారత విదేశాంగ విధానంలోని ఇరుగుపొరుగు కోణాన్ని కూడా గణనీయంగా ప్రభావితం చేయనున్నది. విదేశీ చొరబాటుదారుల ఏరివేత నినాదంతో భారతీయ జనతా పార్టీ ఎట్టకేలకు బెంగాల్‌లో అధికారాన్ని కైవసం చేసుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉన్నది. పశ్చిమ బెంగాల్, ఈశాన్య భారత రాష్ట్రాలకు బంగ్లాదేశ్‌తో భౌగోళిక సామీప్యత ఉన్నది. ఈ రాష్ట్రాలలో విదేశీ చొరబాటుదారులు గణనీయంగా ఉన్నారనేది మొదటి నుంచీ బీజేపీ ఆరోపణ. ఈ కారణంగానే మూడు 'డి'లు-- డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్ (గుర్తింపు, తొలగింపు, బహిష్కరించు లేదా వెనక్కి పంపించు) అనేది ఆ రాష్ట్రాలలో బీజేపీ వ్యూహాత్మక రాజకీయ కార్యక్రమంగా ఉన్నది. రాజకీయంగా ప్రతికూలురు, ప్రత్యేకించి ముస్లింలను లక్ష్యంగా చేసుకునే ఈ వ్యూహాత్మక రాజకీయం తొలుత 1980వ దశకంలో అసోంలో ఆరంభమయింది. తాజాగా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఆ వ్యూహం చరిత్రాత్మకంగా సఫలమయింది. విదేశీ చొరబాటుదారులను వారి వారి దేశాలకు తిరిగి పంపించివేయడం అన్ని దేశాలకు పరిపాటి. అమెరికా, గల్ఫ్ రాజ్యాలు నిరంతరం ఈ పని చేస్తుంటాయి. ఇప్పుడు భారత సరిహద్దు రాష్ట్రాలలోని బీజేపీ ప్రభుత్వాలు సైతం ఈ పని చేస్తామంటున్నాయి. జాతీయ భద్రతతో ముడిపడి ఉన్న ఈ ప్రక్రియ విదేశాంగ విధానంలో ఒక భాగం. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో భారత రాయబారులుగా నియమితులు అయ్యే దౌత్యవేత్తలు భారత విదేశాంగ విధానంలో తలపండిన అనుభవజ్ఞులు అయి ఉండడం కద్దు. ఈ కారణంగా ఢాకా, ఇస్లామాబాద్‌లోని భారత రాయబారులకు ఎనలేని ప్రాధాన్యముంటుంది. ఢాకాలో భారతీయ రాయబారిగా పనిచేయడం అనేది భారతీయ దౌత్యవేత్తల ప్రతిభకు పురస్కారమనే భావన ఉన్నది. ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌లో పనిచేసిన భారతీయ రాయబారులు అందరూ అసాధారణ దౌత్య ధురీణులే. ఢాకాలో కొత్త రాయబారిగా కేంద్ర మాజీ మంత్రి దినేశ్ త్రివేదిని నియమించడంలో కేంద్ర ప్రభుత్వం అనూహ్యమైన, అసాధారణమైన నిర్ణయం తీసుకున్నదని చెప్పవచ్చు. త్రివేది బెంగాల్‌కు చెందిన రాజకీయ నాయకుడు. ఒకప్పుడు మమతా బెనర్జీకి ఆప్తుడు. ఇండియన్ ఫారిన్ సర్వీస్‌కు చెందిన దౌత్యవేత్తలు చేయజాలని పనులను రాయబారులుగా నియమితులయ్యే రాజకీయ నాయకులు సునాయాసంగా చేయగలుగుతారు. తనను నియమించిన పాలకపక్షానికి అనుకూలంగా రాజకీయ కోణం నుంచి ఆలోచించి తదనుగుణంగా వ్యవహరించగలుగుతారు. ఇదిగో ఇందుకే దినేశ్ త్రివేదిని ఢాకాలో రాయబారిగా నియమించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా భారత్‌కు అనుకూలంగా వ్యవహరించేవారు. విద్యార్థుల తిరుగుబాటులో ఆమె పదవీచ్యుతురాలు అయిన అనంతరం బంగ్లాదేశ్ రాజకీయాలలో పెనుమార్పులు సంభవించాయి. ఈ హఠాత్పరిణామాల్లో ఏకాకి అయి, ఉక్కిరిబిక్కిరి అయిన భారత్, ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి వచ్చిన తారిక్ రహెమాన్‌కు స్నేహ హస్తం అందించింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా బంగ్లాదేశ్‌కూ సహజ వాయువు, ఎరువుల కొరత అనివార్యమయ్యింది. ఈ సమస్యల నుంచి బయటపడేందుకు.. తమను ఆదుకోవాలని భారత్‌ను బంగ్లాదేశ్ కోరింది. భారత ప్రభుత్వం సమ్మతించింది. బంగ్లాదేశ్ నూతన విదేశీ వ్యవహారాల మంత్రి న్యూఢిల్లీకి వచ్చి పెట్రోలియం మంత్రి హర్దీప్‌సింగ్ పూరితో సమావేశమయ్యారు. బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం ఏ రకమైన ప్రకటనలు చేసినప్పటికీ, సువిశాల జాతి ప్రయోజనాల దృష్ట్యా బంగ్లాదేశ్‌తో భారత్ సుస్థిర మైత్రినే కోరుకుంటోంది, సందేహం లేదు. మైత్రిని కోరుకుంటోందనడానికి బంగ్లాదేశ్‌కు అనుకూలంగా ప్రధాని మోదీ తీసుకుంటున్న చర్యలే నిదర్శనం. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ చొరబాటుదారుల ఏరివేతకై ఈశాన్య భారత సరిహద్దు ప్రాంతాలలో అనుమానాస్పద భారత పౌరులుగా పలువురిని గుర్తిస్తున్నారు. ఈ అక్రమ వలసదారులలో బంగ్లాదేశ్ జాతీయులుగా నిర్ధారణ అయ్యేవారు తక్కువేమీ కాదు. అయితే వారిని వెనక్కు పంపించడం అత్యంత కష్టతరమైన వ్యవహారమే. దౌత్యపరమైన సమాచారం లేకుండా అడ్డదారిన, రాష్ట్రాల పోలీసులు కేంద్ర సరిహద్దు భద్రతా దళాల సహాయంతో, అర్ధరాత్రి సరిహద్దు అవతలకు ఆ 'అక్రమ వలసదారు'లను నెట్టివేయడం వివాదాస్పదమవుతోంది. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అసలైన భారతీయ ముస్లింలపై సైతం విదేశీ చొరబాటుదారులుగా ముద్ర వేసే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే 30 లక్షల మంది ఓటర్లను అనుమానాస్పద భారత పౌరులుగా గుర్తించి, వారి ఓటు హక్కును తొలగించిన విషయం ఇక్కడ ప్రస్తావించి తీరాలి. భవిష్యత్తులో వారందరినీ బలవంతంగా బంగ్లాదేశ్‌కు పంపించే ప్రయత్నం చేస్తామంటే ఎలా? గంగా నదీ జలాల పంపిణీ ఒప్పందం గడువు వచ్చే ఏడాది ముగియనున్నది. తీస్తా నదీ జలాల పంపిణీ వివాదం.. మొదలైన వాటిని పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వానికి బెంగాల్‌లో అధికారాన్ని చేపట్టనున్న నూతన బీజేపీ సర్కారు సైతం గతంలో మమతా బెనర్జీ వలే పూర్తిగా సహకరించకపోవచ్చు. అసోంలో కూడా ఇదే రకమైన పరిస్థితి ఉన్నది. ఇరుగు పొరుగులో చైనా ప్రాబల్యం, పాకిస్థాన్ దుర్నీతి.. ఇత్యాది అంశాలన్నీ కూడా ఇక్కడ పరస్పరం ముడిపడిపోయి భారత విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేయడం ఖాయం.

## భారత్ చేతిలో కిల్లర్ మిస్సైల్...
## చైనా నౌక ఫ్యుజియాన్ ను నిమిషాల్లో ధ్వంసం చేయగలదు!

**మొదటిపేజీ తరువాయి -** మిస్సైల్ (ఎల్‌ఆర్-ఏఎస్ హెచ్‌ఎం)ను దేశీయంగా అభివృద్ధి చేసింది. ఇది సుమారు 1,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. గంటకు దాదాపు 12,000 కిలోమీటర్ల (మాక్ 8 నుంచి 10) అసాధారణ వేగంతో ప్రయాణించడం దీని అతిపెద్ద బలం. ఈ వేగం కారణంగా శత్రువుల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దీనిని గుర్తించి అడ్డుకోవడం దాదాపు అసాధ్యం. ఒక వేళ రాడార్ పై కనిపించినా, శత్రు దేశాలు స్పందించేలోపే లక్ష్యాన్ని ఛేదించగల సామర్థ్యం ఆ మిస్సైల్ సొంతం. ఇది 1500 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 7 నిమిషాల 30 సెకన్లలోనే చేరుకుంటుంది అంటే దీని సత్తా ఏంటో అర్థమవుతుంది. చైనా నిర్మించిన అత్యాధునిక 'ఫ్యుజియాన్' విమాన వాహక నౌకను కూడా ఇది నిమిషాల్లో ధ్వంసం చేయగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం ఈ క్షిపణి, భారత నౌకాదళంతో యూజర్ ట్రయల్స్‌కు సిద్ధమవుతోంది. ఇటీవల ఒడిశా తీరంలో జరిపిన పరీక్షలు విజయవంతమయ్యాయి. 2027-28 మధ్యలో తుది ట్రయల్స్ ప్రారంభించి, 2029-30 నాటికి పూర్తిస్థాయిలో నౌకాదళంలోకి ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంలో భాగంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు ఓ కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ క్షిపణి వ్యవస్థ అందుబాటులోకి వస్తే హిందూ మహాసముద్రంలో భారత భద్రతా సామర్థ్యం, నిరోధక శక్తి కొత్త శిఖరాలకు చేరుకుంటాయి. సముద్ర తీర ప్రాంత రక్షణ మరింత పటిష్ఠం కానుంది.

## 25 ఏళ్ల తర్వాత సీఎం నివాసానికి సీఎం...
## బెంగాల్‌లో ఆసక్తికర పరిణామం

**మొదటిపేజీ తరువాయి -** బీజేపీ ప్రభుత్వ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి కోసం కోల్‌కతాలోని అలీపూర్ ప్రాంతంలో ఉన్న 'సౌజన్య' అనే ప్రభుత్వ భవనాన్ని అధికారులు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఈ మేరకు ఏర్పాట్లు చేస్తోంది. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జ్యోతి బసు సాల్ట్ లేక్‌లోని 'ఇందిరా భవన్' అనే అధికారిక నివాసంలో ఉండేవారు. ఆయన తర్వాత ముఖ్యమంత్రులైన బుద్ధదేవ్ భట్టాచార్య, మమతా బెనర్జీ మాత్రం తమ సొంత ఇళ్లలోనే నివసించారు. దీంతో పాతికేళ్లుగా బెంగాల్‌కు అధికారిక సీఎం హౌస్ లేకుండా పోయింది. ఇప్పుడు సువేందు అధికారి ఆ సంప్రదాయానికి తెరదించున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం సువేందు అధికారి కోల్‌కతాలోని చైనార్ పార్క్‌లో ఒక ఫ్లాట్‌లో నివసిస్తున్నారు. అయితే ఆ ప్రాంతం భద్రతాపరంగా అంత సురక్షితం కాదని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలోనే అధికారులు అత్యంత భద్రత, అన్ని సౌకర్యాలు ఉన్న 'సౌజన్య' భవనాన్ని ఎంపిక చేశారు. విశేషమేమిటంటే, ఈ భవనం భవానీపూర్ నియోజకవర్గంలోనే ఉంది. ఇటీవలి ఎన్నికల్లో సువేందు ఇదే నియోజకవర్గంలో మమతా బెనర్జీపై విజయం సాధించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఈ గెస్ట్ హౌస్‌ను 2018లో మమతా బెనర్జీనే ప్రారంభించారు. ఈ ప్రతిపాదనకు సువేందు అధికారి ఇంకా అంగీకారం తెలపాల్సి ఉంది. ఆయన ఒప్పుకుంటే, 'సౌజన్య' బెంగాల్ కొత్త సీఎం హౌస్‌గా మారుతుంది.

### యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం... యూనిట్-3లో ఎగసిపడిన మంటలు

**మొదటిపేజీ తరువాయి -** పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న తెలంగాణ జెన్‌కో ఉన్నతాధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు తెలుసుకోవడానికి అంతర్గత విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

## బండి భగీరథ్ అరెస్ట్..
## కేంద్రానికి సంబంధం లేదు: కిషన్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి -** ఈ కేసుతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. పూర్తిగా రాష్ట్ర పోలీసులే ఈ వ్యవహారాన్ని చూసుకుంటారని వివరించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు.

ప్రతిపైసా కేంద్రానిదే...

మరోవైపు ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రతిపైసా కేంద్రమే ఇస్తోందని వెల్లడించారు. అయినా రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సన్న వడ్లకు రాష్ట్రం బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారని.. వారికి రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు.

## 3 నెలల పాటు ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత - ఈ ప్రాంతాల్లో వాహనాల దారి మళ్లింపు

**మొదటిపేజీ తరువాయి -** వరంగల్ వైపు వెళ్లే రహదారిని రేపటి నుంచి తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ వెల్లడించింది. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ ఫిల్లర్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నందున ఇప్పటికే వరంగల్, హనుమకొండ, యాదగిరిగుట్ట బస్సులను నల్లచెరువు కట్ట వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాప్‌కు మళ్లించారు. కారిడార్ పనుల కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల్ని దారి మళ్లిస్తున్నట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనదారులు మేఫీల్ హోటల్ దాటిన తర్వాత ఉప్పల్ భగాయత్ ద్వారా నాగోల్ వెళ్లి, సర్వీస్ రోడ్డు మీదుగా ఫ్లైఓవర్ కింద యూటర్న్ తీసుకొని హైదరాబాద్ వెళ్లాలని పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్లే వాహనదారులు సర్వే ఆఫ్ ఇండియా జంక్షన్ వద్ద పిస్తా హౌస్ పక్క నుంచి బీరప్ప గడ్డ మీదుగా వెళ్లి ఎన్ హెచ్ -163 మీదుగా వరంగల్ వెళ్లొచ్చని



సూచించింది. ఉప్పల్ భగాయత్ రహదారి ఇరుకుగా ఉన్నందున హైదరాబాద్ వచ్చే వరంగల్ బస్సులు, లారీలు పెద్ద వాహనాలను ఓఆర్‌ఆర్ నుంచి హయత్‌నగర్ మీదుగా హైదరాబాద్ చేరుకోవాలని, హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్లే వాహనదారులు ఎల్బీనగర్, హయత్‌నగర్ ఓఆర్‌ఆర్ మీదుగా ఘట్‌కేసర్ నుంచి వరంగల్ వెళ్లవచ్చని తెలిపింది. ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది.

**వాహనాలను దారి మళ్లించిన ప్రాంతాలు ఇవే :**

హబ్సిగూడ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు దారి మళ్లింపు,,లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక నుంచి బీరప్పగడ్డ మీదుగా దారి మళ్లింపు,నాగోల్, ఎల్బీనగర్ వైపు నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు దారి మళ్లింపు,అంబర్‌పేట్ వద్ద ఉన్న ఓఆర్‌ఆర్‌పై నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్లేలా దారి మళ్లింపు,పీర్జాదిగూడ నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనాలు దారి మళ్లింపు,,లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా సికింద్రాబాద్ వైపునకు వాహనాలు మళ్లింపు,నాగోల్ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు ఉప్పల్ భగాయత్ మీదుగా మళ్లింపు

## ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దేశాల భవిష్యత్తుకు కీలకం

**మొదటిపేజీ తరువాయి -** క్వాంటం పర్యావరణ వ్యవస్థను నిర్మించే దిశగా మరో ముఖ్యమైన అడుగు వేస్తోందని వెల్లడించారు. భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన జ-ఋూ, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎమ్ యూనివర్సిటీ, కమ్యూనికేషన్స్, సైబర్ స్పేస్ కోసం దేశంలోనే మొట్టమొదటిదని సీఎం చంద్రబాబు తెలిపారు.

అలాగే క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ ను ఏర్పాటు చేయనుందని పేర్కొన్నారు. ఈ సదుపాయం క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫోటోనిక్ & ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీస్, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్స్‌పై పరిశోధనలు, పరీక్షలకు ఎంతగానో తోడ్పడుతుందని వ్యాఖ్యానించారు.

అద్భుతమైన అవకాశాలను సృష్టిస్తుంది :

ఈ చొరవ 'మేక్ ఇన్ ఇండియా' సాంకేతికతలకు, సురక్షితమైన డిజిటల్ మౌలిక సదుపాయాలకు మనమిచ్చే నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని ఫ్రాంటియర్ టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్-టెక్



ఆవిష్కరణలకు ఒక ప్రముఖ హబ్‌గా నిలుపుతుందని తెలిపారు.

అన్నింటికంటే ముఖ్యంగా, భవిష్యత్తును శాసించే సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాల నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు భాగస్వాములు కావడానికి ఇది అద్భుతమైన అవకాశాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ కీలకమైన చొరవతో ముడిపడి ఉన్న అన్ని సంస్థలకు, శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, అధ్యాపకులకు, ఆవిష్కర్తలకు, విద్యార్థులకు సీఎం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్య ఉద్దేశ్యం :

పూర్వం దూర ప్రాంతాల్లో నివసించే వారికి సమాచారాన్ని చేరవేయడం ఎంతో ప్రయాసతో కూడుకుని ఉండేది. అయితే కొన్ని దశాబ్దాలుగా సమాచార మార్పిడిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. మొబైల్, ఇంటర్నెట్ వాడకం బాగా పెరిగింది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా సమాచారాన్ని పంపడం, స్వీకరించడం, పంచుకోవడం సర్వసాధారణమైంది. దీని వల్ల సమయం, డబ్బు ఆదా అయ్యాయి. దేశాలు ప్రగతి పథంలో పయనించడంలోనూ సమాచార వ్యవస్థలు తోడ్పాటు అందిస్తున్నాయి. ఇంటర్నెట్, ఇతర సమాచార సాధనాల ఉపయోగాన్ని ప్రపంచానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఏటా మే 17న ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దీన్నే 'వరల్డ్ టెలికమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డే' అని కూడా అంటారు. టెలికమ్యూనికేషన్, సమాచార వ్యవస్థలు ఆర్థిక, సామాజిక వ్యవస్థలకు అందించే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశం.

## గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయి

**మొదటిపేజీ తరువాయి -** ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

### అమరావతిలో క్వాంటం-సెక్యూర్ టెస్ట్ బెడ్.. దేశంలోనే తొలిసారి

**మొదటిపేజీ తరువాయి -** సీఎం ధీమా వ్యక్తం చేశారు.సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమని చంద్రబాబు పేర్కొన్నారు. గత ఏప్రిల్ 14న క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ప్రారంభమైనప్పటి నుంచి ఏపీలో కీలక అడుగులు పడుతున్నాయి. టెలికమ్యూనికేషన్, ఐటీ, క్వాంటం రంగాల్లో అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ కొత్త టెస్ట్ బెడ్ క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీల పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడనుంది. దీనివల్ల మేక్ ఇన్ ఇండియా టెక్నాలజీలకు ఊతం లభించడంతో పాటు అమరావతికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుంది. డీప్-టెక్ ఆవిష్కరణలకు ఏపీ రాజధాని కీలక కేంద్రంగా మారబోతోంది. ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను రూపొందించడంలో ఏపీ విద్యార్థులు, స్టార్టప్‌లు భాగస్వాములు కావడానికి ఇది మంచి అవకాశమని చంద్రబాబు అన్నారు. ఈ అద్భుతమైన ప్రాజెక్టు కోసం శ్రమిస్తున్న సంస్థలకు అభినందనలు తెలిపారు. ఇందులో భాగస్వాములైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, యువ ఆవిష్కర్తలకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

### నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని

**మొదటిపేజీ తరువాయి -** మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజని తన పాస్‌పోర్ట్‌ను నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు విధించిన షరతుల మేరకు ఆమె ఈ చర్య తీసుకున్నారు. ఆదివారం నాడు ఆమె డీఎస్పీ కార్యాలయానికి వచ్చి పాస్‌పోర్ట్‌ను పోలీసులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే, చిలకలూరిపేటకు చెందిన టీడీపీ నేత పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీసులు విడదల రజిని, ఆమె అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు రజని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఆమె విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్‌ను తక్షణం పోలీసులకు అప్పగించాలని షరతులతో కూడిన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను పాటిస్తూ, విడదల రజిని తన న్యాయవాదులతో కలిసి నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావును కలిశారు. పాస్‌పోర్ట్‌ను ఆయనకు అందజేసి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విడదల రజిని వరుస కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి రూ. 2.20 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆమె మరిది విడదల గోపిని అధికారులు అరెస్టు కూడా చేశారు.

## వితంతువులకు శుభవార్త..
## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

### శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు



ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చల్లో అమెరికా ఐదు కఠిన షరతులు విధించింది. ఇప్పటి వరకు ఇరాన్‌కు జరిగిన నష్టాలకు ఎలాంటి పరిహారం చెల్లించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఓ నివేదికను విడుదల చేసింది. ఇరాన్ తన వద్ద ఉన్న 400 కిలోల శుద్ధిచేసిన యురేనియంను తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసింది. అలాగే ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో కేవలం ఒక్కదానికి మాత్రమే అనుమతి ఇస్తామని పేర్కొంది. విదేశాల్లో స్తంభించిపోయిన ఇరాన్ ఆస్తుల్లో కనీసం 25 శాతాన్ని కూడా విడుదల చేయబోమని తెలిపింది. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల ముగింపు ఈ చర్చల పురోగతిపైనే ఆధారపడి ఉంటుందని అమెరికా లింక్ పెట్టింది. ఈ ఐదు షరతులకు ఇరాన్ అంగీకరించినా అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ముప్పు అలాగే కొనసాగుతుందని వైనెట్ న్యూస్ అభిప్రాయపడింది. మరోవైపు ఇరాన్ కూడా చర్చల కోసం ఐదు షరతులను విధించింది. ముఖ్యంగా లెబనాన్‌లో ఘర్షణలు ఆపాలని, తమపై ఆంక్షలు ఎత్తివేయాలని, స్తంభించిన నిధులను విడుదల చేయాలని కోరింది. యుద్ధ నష్టపరిహారంతో పాటు హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమాధికారాన్ని గుర్తించాలని డిమాండ్ చేసింది.

## రుమలలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు భారీగా టోల్ ఫీజు... టీటీడీ యోచన!

తిరుమల పవిత్రతను కాపాడుతూ, పర్యావరణ హితమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తిరుమల కొండపైకి వెళ్లే పెట్రోల్, డీజిల్ వాహనాలపై భారీగా టోల్ ఫీజు విధించాలని యోచిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలకు (ఈవీ) ప్రోత్సాహం కల్పించడంతో పాటు, అలిపిరి వద్దే రూ.500 కోట్లతో ఒక భారీ టౌన్‌షిప్‌ను నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర కీలక వివరాలను వెల్లడించారు.ప్రస్తుతం రోజుకు సగటున 8,000 వాహనాలు తిరుమలకు వస్తుండటంతో పర్యావరణ, శబ్ద కాలుష్యం పెరుగుతోందని రవిచంద్ర తెలిపారు. దీన్ని నివారించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పెట్రోల్, డీజిల్ వాహనాలపై భారీ టోల్ విధించనున్నారు. అయితే, ఈ నిర్ణయం వెంటనే అమలులోకి రాదని, భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చి, వాటి కోసం ప్రత్యేకంగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రణాళికలో మరో కీలకమైన అంశం అలిపిరి వద్ద రూ.500 కోట్ల వ్యయంతో భారీ టౌన్‌షిప్ నిర్మాణం. సుమారు 150 ఎకరాల్లో నిర్మించే ఈ టౌన్‌షిప్‌లో వసతి, పార్కింగ్, భోజన సౌకర్యాలు, పూజా సామగ్రి వంటి అన్ని సదుపాయాలు కల్పించనున్నారు. "దీన్ని తిరుమల కొండ దిగువ భాగంలో అభివృద్ధి చేస్తాం" అని ఈవో తెలిపారు. భక్తులు ఇక్కడే తమ మొక్కులు తీర్చుకుని, ఆ తర్వాత దర్శనం కోసం కొండపైకి వెళ్లేలా ఏర్పాట్లు చేయనున్నారు. వీటితో పాటు, తిరుమలను కఠినంగా 'సైలెన్స్ జోన్'గా అమలు చేసి, శబ్ద కాలుష్యాన్ని 80 శాతం వరకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.100 కోట్లతో అన్నదానం వంటశాలను ఆధునికీకరించడం, క్యూలైన్లకు బదులు భక్తులను నేరుగా అన్నదానం హాల్స్‌కు పంపడం వంటి చర్యలు కూడా చేపట్టనున్నారు. ఈ సంస్కరణల ద్వారా భక్తులను నిరుత్సాహపరచడం కాదని, వారి దర్శనాన్ని మరింత ప్రశాంతంగా, ఆధ్యాత్మికంగా మార్చడమే తమ ఉద్దేశమని ఈవో రవిచంద్ర వివరించారు.

## తెలంగాణకు హీట్ వేవ్ అలర్ట్ : రానున్న 5 రోజులు నిప్పుల కొలిమే - వైద్యులు చెబుతున్న జాగ్రత్తలివే



తెలంగాణలో ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. కాగా రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్రంలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అధిక ఎండ తీవ్రతతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ? అలర్ట్? జారీ చేసింది. ఈ జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదిలాబాద్?, కుమురం భీం ఆసిపాబాద్?, జగిత్యాల, మంచిర్యాల జిల్లాలకు రెడ్? అలర్ట్? జారీ చేశారు. ఇవాళ 16 జిల్లాల్లో 41 నుంచి 44 మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్? జారీ చేసింది.

**ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ :**

బంగాళాఖాతంలో నెలకొన్న గాలి విచ్ఛిన్నతితో రాష్ట్రంలో ఇవాళ పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్?నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు వడగాలుల ప్రభావంతో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశంతో ఆదిలాబాద్?, కుమురం భీం ఆసిఫాబాద్?, నిర్మల్, నిజామాబాద్?, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు రెడ్? అలర్ట్?ను జారీ చేశారు. రాష్ట్రంలో సోమవారం 41 నుంచి 44 మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ మేరకు కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్?, మేడ్చల్-మాల్కాజిగిరి, జనగామ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ, నాగర్? కర్నూల్, మహబూబ్?నగర్?, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్?ను జారీ చేసింది.

**బయటకు వెళ్తున్నారా? డాక్టర్ల సూచనలు ఇవే :**

ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపీ లేదా టవల్?ను తలకు కట్టుకోవాలి. ముక్కు, చెవుల ద్వారా వేడి గాలి లోపలికి వెళ్లకుండా ఉండే విధంగా కర్చీఫ్?ను కట్టుకోవాలి. నూలు వస్త్రాలను ధరించాలి. గర్భిణులు, పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాల రోగాలతో సతమతమవుతున్న వారు జాగ్రత్తలు పాటించడం మంచిది. రేకుల ఇండ్లలో నివాసం ఉంటున్న వారు, వేడి గాలులు నేరుగా ఇళ్లలోకి వచ్చేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రేకులపై గడ్డి లేదా జనపనార సంచులను వేసి వేడిని తగ్గించుకోవాలి ఎండ తీవ్రతకు చెమటతో పాటు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్? అధికంగా పోతుంటాయి. ఫలితంగా అలసటతో పాటు అస్వస్థత కలుగుతుంది. అందువల్ల వీలైనంత ఎక్కువగా నీరు తీసుకోవాలి. కొబ్బరి నీరు, ఓఆర్?ఎస్? ద్రావణం, నీరు తీసుకోడం ఉత్తమం. నిమ్మరసం ఉప్పు, చక్కెర కలిపి తాగొచ్చు. వడదెబ్బకు గురైనట్లయితే వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకువెళ్లి తల నుంచి కాళ్ల వరకు తడి గుడ్డతో పూర్తిగా తుడవాలి. పేషెంట్?కు గాలి ఆడేవిధంగా చూడాలి. కొంత తేరుకున్న తర్వాత ఓఆర్?ఎస్ ద్రావణాన్ని తాగించి హాస్పిటల్?కు తీసుకువెళ్లాలి. ఎవరైనా వాంతులు, విరేచనాలతో బాధపడుతుంటే వారిని వెంటనే హాస్పిటల్?కు తరలించాలి. కొన్ని రక్తపోటు మందులతో మూత్ర విసర్జన అధికంగా ఉంటుంది. మూత్రం ద్వారా కూడా సోడియం, పొటాషియం తదితర లవణాలు బయటకు వెళ్తూ ఉంటాయి. వీరు నీరు ఎక్కువగా తీసుకోవాలి. పైన వివరించిన జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బకు గురికాకుండా కాపాడుకోవచ్చు.

# పవన్ కళ్యాణ్‌ను చూడాలన్న కోరిక తీరకుండానే వెంకటరమణ ప్రాణాంతక వ్యాధితో మృతి





**తుని/కాకినాడ,మే17.అక్షర టైమ్స్:**-తుని మండలం కొలిమేరుకి 8చెందిన జనసైనికుడు ధారా వెంకటరమణ ప్రాణాంతక వ్యాధితో పోరాడుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. మెగా ఫ్యామిలీకి వీరాభిమాని అయిన వెంకటరమణ కిడ్నీ ఫెయిల్యూర్తో కొంతకాలంగా బాధపడుతున్నాడు.ఇటీవల తన చివరి కోరికగా ఒక్కసారి పవన్ కళ్యాణ్ను చూసి చనిపోతాను అంటూ భావోద్వేగానికి గురైన విషయం జనసైనికులను కలచివేసింది.అభిమాన నాయకుడిని ఒక్కసారి చూడాలన్న అతని కోరిక తీరకముందే మృతి చెందారు.




గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

# మంత్రి నారా లోకేష్ జగ్గంపేట పర్యటన షెడ్యూల్ విడుదల

**- ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపు**

**జగ్గంపేట,మే17.అక్షర టైమ్స్:-** జగ్గంపేట నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ పర్యటన ఫైనల్ షెడ్యూల్‌ను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదివారం సాయంత్రం రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఫైనల్ షెడ్యూల్ విడుదల చేశారు.

**పర్యటన ఫైనల్ షెడ్యూల్ :**

18.05.2026, ఆదివారం రాత్రి 9:00 గంటలకు ఢిల్లీ నుండి రాజమండ్రి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 10:00 గంటలకు గండేపల్లి మండలం జెడ్ రాగంపేట, పరిణయ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న లేఅవుట్‌లో బస చేస్తారు.జగ్గంపేట గుర్రంపాలెం రోడ్‌లోని రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో పామాయిల్ రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు.అనంతరం గండేపల్లి మండలం పుష్కర ఎత్తిపోతల పథకంలో భాగమైన తాళ్లూరు లిఫ్ట్‌కు రూ.52 కోట్లతో చేపట్టే మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేస్తారు.అనంతరం జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ పక్కన కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 5:00 గంటల వరకు ఫోటోషూట్ కార్యక్రమం ఉంటుంది.సాయంత్రం 5:15 నుండి 6:30 గంటల వరకు జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. రచ్చబండ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించి లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.



విలేకరుల సమావేశంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, పిల్ల చంటిబాబు, బుర్రి సత్తిబాబు, బత్తుల ఎస్ బాబు, యర్రంశెట్టి బాబ్జి, పీల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని క్లస్టర్లకు శ్రీ విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదర్శం





**కాకినాడ,మే17.అక్షర టైమ్స్:**-విజయవాడ గవర్నర్ పేట బాలోత్సవంలో శ్రీ విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ 9వ వార్షికోత్సవం చైర్మన్ ధనాలకోట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాల్గొని తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ., శ్రీ విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ కొద్దిమంది స్వర్ణకారులతో అతి తక్కువ పెట్టుబడి తో సొసైటీగా ఏర్పడి తొమ్మిది సంవత్సరాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఈరోజు విజయవంతంగా నడుస్తూ సభ్యులకు ప్రతి సంవత్సరం లాభాలు పంచడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు సంస్థను విజయవంతంగా నడిపించిన చైర్మన్ ధనాలకోట శ్రీనివాస్ కి డైరెక్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈరోజు దేశంలోనే మొదటి గోల్డ్ క్లస్టర్ శ్రీ విశ్వకర్మ గోల్డ్స్మిత్ లిమిటెడ్ అని అన్నారు.దేశంలో ఇతర క్లస్టర్లకు విశ్వకర్మ గోల్డ్స్మిత్ క్లస్టర్ ఆదర్శంగా నిలవడం చాలా గర్వకారణం అని అన్నారు ఇదే విధంగా సంస్థ ముందు ముందు మరిన్ని విజయాలు సాధిస్తూ ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు అనంతరం ఇండస్ట్రియల్ అధికారులు సుధాకర్, రాజేంద్రప్రసాద్ కి, సీనియర్ స్వర్ణకార సంఘ నాయకులు ఎమ్మెస్ ప్రకాష్ కి,అందే వరదయ్య కి జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారికి అభినందనలు తెలిపారు.

# మత్స్యకారుల పట్ల ప్రభుత్వ వైఖరి వెల్లడి చేయాలి

**తాము పట్టుకున్న బోట్లను తరలించింది మీరే కదా**

**- మత్స్యకారులకు ఏమి భరోసా**

**- సియం చంద్రబాబు మత్స్యకారులకు సోప్తతనివ్వాలి**

**- మీడియా సమావేశంలో మత్స్యకారులు**

**కావలి, మే17. అక్షర టైమ్స్:**-కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో మత్స్యకారులకు చేసింది ఏమీ లేదని, మత్స్యకారులకు భరోసా కల్పించేందుకు వస్తున్న సందర్భంగా స్పష్టతను ఇవ్వాలని మత్స్యకార నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కావలి వైఎస్సార్సీపీ కార్యాలయంలో మత్స్యకారులు మీడియా సమావేశంలో మాట్లాడారు. కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసం వద్ద ఉన్న వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆదివారం కావలి నియోజకవర్గానికి చెందిన మత్స్యకార సోదరులు మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కోడూరు రామచంద్రయ్య, కోమారి రాజు, వాయిల తిరుపతి, వాయిల రాధాకృష్ణ, గోవిందస్వామి తదితరులు మాట్లాడుతూ, మత్స్యకారులకు ఎటువంటి న్యాయం చేయనటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట ప్రాంతానికి రావడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఇటీవల మత్స్యకారులు ప్రాణాలకు తెగించి పట్టుకున్న కడలూరు బోట్లను రాత్రికి రాత్రే విడిపించిన పెద్దలు ఇప్పుడు మత్స్యకార భరోసా పేరుతో మత్స్యకారులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మత్స్యకారులకు భరోసా కల్పించేందుకు గతంలో




మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పర్యటనకు ఎవరూ వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రచారం చేసిన కావలి ఎమ్మెల్యే, ఇప్పుడు ప్రతి మత్స్యకార గ్రామానికి వెళ్లి చంద్రబాబు నాయుడు కార్యక్రమానికి రావాలని కోరడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జగనన్న హయాంలో మత్స్యకారుల ఆస్తిగా ఏర్పాటు చేసిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రైవేటుపరం చేయడం చంద్రబాబుకే సాధ్యమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, అలాంటి పరిస్థితిలో ఇప్పుడు మత్స్యకారులకు కొత్తగా ఏ భరోసా ఇవ్వడానికి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతానికి వస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఈ అధికారిక కార్యక్రమం వెనుక మరో గూడుపుఠాణి ఉందేమోనన్న అనుమానాలు మత్స్యకారుల్లో ఉన్నాయని, మరోసారి తమకు అన్యాయం జరుగుతుందేమోనన్న భయాందోళనలు వ్యక్తమవు తున్నాయని తెలిపారు.

# తుమ్మలపెంటలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్





**కావలి,మే17.అక్షర టైమ్స్:**-నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంట గ్రామంలో ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. "మత్స్యకార సేవలో " కార్యక్రమంలో సీఎం పాల్గొననున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఆదివారం తుమ్మలపెంటలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తో కలసి సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్ పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రతా చర్యలు, ప్రజల రాకపోకల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మత్స్యకార గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి అంశాన్ని సమన్వయం చేస్తున్న తీరుపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందనలు తెలిపారు. తుమ్మలపెంట సభకు మత్స్యకారులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. సీఎం చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల భృతి విడుదల కావడం ఆనందకరం" అన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో తుమ్మలపెంటతో పాటు పరిసర మత్స్యకార గ్రామాల్లో ఇప్పటికే ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. గ్రామాల్లో స్వాగత ఏర్పాట్లు, దండోరాలు, ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అన్నారు.

# చర్లపల్లి రైల్వే ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- అనుమానాస్పద కోణాల్లో దర్యాప్తు**



**చర్లపల్లి,మే17.అక్షర టైమ్స్:**-చెర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. శనివారం సాయంత్రం రైల్వే సర్క్యులేటింగ్ ప్రాంతంలోని ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడివుండటాన్ని గమనించిన రైల్వే రక్షణ దళ సిబ్బంది వెంటనే అప్రమత్తమై అత్యవసర సేవలకు సమాచారం అందించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 16-05-2026 సాయంత్రం సుమారు 6:45 గంటల సమయంలో విధి నిర్వహణలో ఉన్న రైల్వే రక్షణ దళ హెడ్ కానిస్టేబుల్ టి. సతీష్ రైల్వే సర్క్యులేటింగ్ ప్రాంతంలో పర్యవేక్షణ చేస్తుండగా, ఫుట్‌పాత్‌పై సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో కనిపించాడు. ఆ వ్యక్తి కేవలం నల్లరంగు నిక్కర్ మాత్రమే ధరించి ఉండగా, శరీరంపై చొక్కా, ప్యాంటు లేకపోవడంతో అనుమానాస్పద పరిస్థితులు నెలకొన్నాయి.వెంటనే స్పందించిన సిబ్బంది అత్యవసర సహాయ సేవలకు సమాచారం అందించగా, కొద్దిసేపటికి అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరీక్షించారు. అయితే అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు వైద్య సిబ్బంది నిర్ధారించారు.సమాచారం అందుకున్న చెర్లపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించకపోవడంతో అతని వివరాలు తెలియరాలేదు. మృతికి గల అసలు కారణాలపై అనుమానాస్పద కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవపరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి



**మార్కాపురం,మే17.అక్షర టైమ్స్:-** మార్కాపురం కలెక్టరేట్ లో ఈ నెల18వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయా లన్నారు. అదే విధంగా 1100 నెంబర్ కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతో పాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చు అన్నారు. అలాగే అర్జీదారులు ఎవవనెశీయిఎ. ూజూ. +శీజ. ×అ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు .

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# పెద్దల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**శ్రీకృష్ణదేవరాయలు, స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహాల ఆవిష్కరణ**

**ముఖ్య అతిథిదులు గా పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , వంగవీటి రాధాకృష్ణ , డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , నారపుశెట్టి పాపారావు, బోధనంపాడు గ్రామ కాపు సోదరులు**



**దర్శి,మే17.అక్షర టైమ్స్:-**కురిచేడు మండలం, బోధనంపాడు గ్రామం లో ఆదివారం సాయంత్రం కాపు సోదరులు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయలు మరియు స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాలు ఆవిష్కరణ కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , వంగవీటి రాధాకృష్ణ , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దాసరి రాము , ఆదిత్య హాస్పిటల్ అధినేత రమాదేవి , ఆమంచి స్వాములు , ఏలూరి ప్రసాద్ , వేమా వెంకట సుబ్బారావు , వరికూటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ మన రాధా గురించి మీ అందరికీ తెలుసు, రాధా అన్న నాకు సొంత అన్న లాంటివాడు, కష్టకాలంలో నాకు అండగా ఉన్నారు. నా ఎన్నికల్లో ముందుండి ప్రచారం చేశారు. నాకెప్పుడూ అండదండగా నిలుస్తారు. అందుకే దర్శి ప్రాంతం అన్న, దర్శి ప్రజలన్నా ముందుంటారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన చూపుతున్న అభిమానం అండదండలు నేను ఎప్పటికీ మర్చిపోలేను. రాధా నాకు కుటుంబ సభ్యులు లాంటివారు అని అన్నారు. ఆనాటి పెద్దల త్యాగాల ఫలితంగా నేడు మనం అభివృద్ధి సమాజం చూస్తున్నామని ఆమె వివరించారు. శ్రీ కృష్ణదేవరాయలు వివక్షకు వ్యతిరేకంగా సమాజ అభివృద్ధికి ప్రజల కోసం త్యాగం చేసిన మహనీయుడు అన్నారు. ఇక మనందరి ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి మనసున్న నేత వంగవీటి రంగా గురించి మీ అందరికీ తెలుసు. పేదల కోసం , పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే మహోన్నత నాయకుడు, పేదలకు అండగా నిలబడ్డ మహనీయుడు రంగా అని చెప్పవచ్చు. రంగా ఆశయాలను కొనసాగించడం అంటే సమాజ అభివృద్ధికి మనం కూడా నడుంబిగించడమే వారిని స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి , అభివృద్ధి సమాజాన్ని నిర్మించుకోవాలి. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలి. అందులో భాగంగానే మన రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం కృషి చేస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారు. కుల మతాల మధ్య చిచ్చురేపి వర్గ వైశాల్యాలు సృష్టించి వ్యక్తిగత కక్షలు దాడులతో అభివృద్ధిని అడ్డుకున్న ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు అని అన్నారు. రెండేళ్లలో మన ప్రభుత్వం పాలనను గాడిలో పెట్టి అభివృద్ధితో ముందుకు వెళుతూ సంక్షేమాన్ని కొనసాగిస్తూ ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ రాజధాని అమరావతిని ఉరుకులు పెట్టిస్తూ, పోలవరాన్ని ముందుకు తీసుకు వెళుతూ, సాంకేతిక విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న మన కూటమి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం, అభిమానిద్దాం అని అన్నారు. అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో నేను మీ సేవకురాలుగా ముందుకు వెళుతున్నాను. ప్రజలందరూ మన ప్రభుత్వాన్ని ఆదరించాలని అభిమానించాలని కోరుతున్నాను. ముఖ్యం గా బోధనం పాడు ప్రజల రుణం తీర్చుకుంటా, మీ సమస్యలు నా సమస్యలుగా తీసుకొని ప్రతి సమస్యకు పరిష్కారాన్ని ఇచ్చే విధంగా కృషి చేస్తా, ముఖ్యంగా తాగునీరు, సాగునీరుకి ఇబ్బంది లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నాను. గతంలో బోధనంపాడు వాటర్ ట్యాంకు కూలినప్పుడు కూడా తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నాము. అయినా ఇంకా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లేదని నాకు తెలుసు. ప్రతి ఒక్కరికి తాగునీటికీ ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత నేను తీసుకుంటాను. నాకు ఈ గ్రామం అంటే చాలా మక్కువ, నేను వచ్చేటప్పుడు రాధా అన్నతో కూడా చెప్పాను ఎన్నికల్లో నాకు బ్రహ్మరథం పట్టారు, నన్ను వారి హృదయాలలో ఉంచుకున్నారు. నన్ను ఆడబిడ్డగా ఆదరించారు , వారి రుణాన్ని నేను మర్చిపోనని తీర్చుకుంటానని మరొక్కసారి ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను అని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అయితే కొంత కాలాతీతం అవ్వవచ్చు కానీ సమస్యను పరిష్కరించే బాధ్యత మన ప్రభుత్వం తరపున నేను తీసుకుంటాను మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా పనిచేయడమే నా లక్ష్యం అని గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నెమిలయ్య, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్నా ), టిడిపి మహిళా నాయకురాలు శోభరాణి, వై.వి. సుబ్బయ్య, కర్నా శ్రీను, బోధనం పాడు గ్రామ మాజీ సర్పంచ్ లు పుల్లలచెరువు శశికళ - రామాంజనేయులు, వేమశివ (రాజు), ఆకుల కోటయ్య, వేమా వెంకట్, స్వామి, మహిళలు, బోధనం పాడు గ్రామ, కురిచేడు మండలం మరియు నియోజకవర్గం లోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

# గిద్దలూరు లో మెడికల్ దుకాణాల బంద్ - పోస్టర్ ఆవిష్కరణ



**గిద్దలూరు,మే17,అక్షర టైమ్స్:-** గిద్దలూరు పట్టణంలో మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా ఒక్కరోజు పాటు అన్ని మెడికల్ దుకాణాలు బంద్ నిర్వహించనున్నట్లు తమ డిమాండ్ల మరియు సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ చేపడుతున్నట్లు అత్యవసర వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఈ బంద్‌కు సంఘీభావంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క మెడికల్ దుకాణదారుడు ఈ బంద్‌కు సహకరించాలని, అలాగే ప్రజలు కూడా సహకారం అందించాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

# మద్యం సేవించి వాహనాలు నడపడం అపాయం

**అర్బన్ సీఐ సురేష్**



**గిద్దలూరు,మే17.అక్షర టైమ్స్:-**గిద్దలూరు పట్టణం లో ఆదివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు నిర్వహించడం జరిగింది. మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. చాలా ప్రమాదాలు, మరణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్నవి అని అన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు,మే17.అక్షర టైమ్స్:**-గిద్దలూరు నియోజకవర్గం, క్రిష్ణంశెట్టి పల్లి పంచాయతీ పరిధిలోని పెద్దచెరువు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 13 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నూతన భవన నిర్మాణంతో స్థానిక పిల్లలకు, తల్లులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు పెద్దచెరువు గ్రామ ప్రజలు తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# 20 లక్షల సూర్యఘర్ సూర్య కనెక్షన్లు ప్రజలకు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**అద్దంకి/ఒంగోలు,మే17.అక్షర టైమ్స్:-** రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో ఆదివారం మంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కొటికలపూడి పంచాయతీ పరిధిలోని పార్వతీపురం, తిమ్మారెడ్డిపాలెం నుంచి కొటికలపూడి వరకు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ రహదారి ద్వారా గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులు, విద్యార్థులు, స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా కొటికలపూడి పంచాయతీ పరిధిలో రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను కూడా మంత్రి ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం శ్రీరామ్ నగర్ కాలనీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఇప్పటికే ముందుకొచ్చి దరఖాస్తు చేసుకున్న 6 లక్షల మందికి ఉచితంగా సోలార్ కనెక్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా బీసీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.20 వేల రాయితీ అందిస్తోందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు ప్రజలకు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ శాఖలో సూర్యఘర్ పథకంతో పాటు ఆర్డీఎస్ఎస్ పనులను కూడా త్వరలోనే పూర్తి చేసే దిశగా చర్యలు వేగవంతం చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం కొటికలపూడి గ్రామ పంచాయతీ పరిధిలో దేవాలయ ప్రహారీని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ ప్రహారీ నిర్మాణానికి ఏపీ ట్రాన్స్ కో సీఎస్ఆర్ నిధుల నుంచి రూ. 15 లక్షల కేటాయించినట్లు పేర్కొన్నారు.

**మహానాడు నిర్వహణపై మంత్రి గొట్టిపాటి సమీక్ష....**

తెలుగుదేశం పార్టీ నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పని చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపునిచ్చారు. అద్దంకి నియోజకవర్గ నేతలతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి మహానాడు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ ఏడాది మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహించేందుకు గల కారణాలను పార్టీ క్యాడర్‌కు వివరించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ అధ్యక్షులు, కీలక నేతల ప్రసంగాలు వర్చువల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తలు, అభిమానులు వర్చువల్ గా పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. నేతల ప్రసంగాలను అందరూ వీక్షించేలా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని కోరారు.

# సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత**



**మార్కాపురం,మే17.అక్షర టైమ్స్:-** ఈనెల 21 నుంచి జూన్ 4వ తేదీ వరకు జిల్లా లో జరగనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో ఆదివారం విద్యాశాఖ తోపాటు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, విద్యుత్ నీటి సౌకర్యం, అలాగే విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లను లేకుండా చూడాలన్నారు. మార్కాపురం జిల్లాలో మొత్తం 22 కేంద్రాల్లో 9502 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయబోతున్నారని పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు. అదేవిధంగా సమస్యల కోసం 08592281275 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఆయా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆర్ఐవో కె. ఆంజనేయులు, సభ్యులు రమణారెడ్డి, ఇన్చార్జి డిఎంహెచ్ వో రాహుల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అక్షర టైమ్స్

# భార్యను గొడ్డలితో నరికి చంపిన 80 ఏళ్ల వృద్ధుడు

ఆపై తాపీగా పోలీస్ స్టేషన్‌కు

గాజియాబాద్‌లో 80 ఏళ్ల వృద్ధుడి దారుణం

నిద్రిస్తున్న భార్యను గొడ్డలితో నరికి హత్య

నేరం అంగీకరిస్తూ పోలీసుల ఎదుట లొంగుబాటు

దంపతుల మధ్య నిత్యం గొడవలే కారణమని అనుమానం

నిందితుడికి మానసిక సమస్యలు ఉన్నాయన్న మనవళ్లు



ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్‌లో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. 80 ఏళ్ల వృద్ధుడు తన భార్యను గొడ్డలితో కిరాతకంగా నరికి చంపాడు. అనంతరం స్వయంగా సమీపంలోని పోలీస్ అవుట్‌పోస్టుకు వెళ్లి లొంగిపోయాడు. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున మురాద్‌నగర్‌లోని రబ్లీ కలా గ్రామంలో జరిగింది.మోర్తా గ్రామానికి చెందిన హర్‌పాల్ (80) శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో రబ్లీ పోలీస్ అవుట్‌పోస్టుకు వచ్చాడు. తన భార్య ఊర్మిళ (72)ను గొడ్డలితో చంపినట్లు పోలీసులకు చెప్పాడు. షాక్‌కు గురైన పోలీసులు వెంటనే అతడితో పాటు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ కుమార్తె ఇంటి బయట మంచంపై రక్తపు మడుగులో పడి ఉన్న ఊర్మిళ మృతదేహాన్ని గుర్తించారు. ఆమె తల, మెడ, భుజంపై బలమైన గొడ్డలి గాయాలు ఉన్నాయి. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ వృద్ధ దంపతులు తమ కుమార్తె కంచన్ ఇంట్లో నివసిస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో కంచన్, ఆమె భర్త మీరట్‌లో బంధువుల వివాహానికి వెళ్లారు. ఇంట్లోని మరో గదిలో నిద్రిస్తున్న కంచన్ కుమారులు అజయ్, కునాల్... రాత్రి ఎలాంటి శబ్దమూ వినలేదని తెలిపారు.తల్లి మరణవార్త విని ఇంటికి తిరిగొచ్చిన కంచన్ కన్నీరుమున్నీరయ్యారు. తన తల్లిదండ్రుల మధ్య జీవితాంతం గొడవలు జరుగుతూనే ఉన్నాయని, కానీ విషయం ఇంత తీవ్రంగా ఉంటుందని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వారు తమతో కూడా మాట్లాడటం మానేశారని తెలిపారు. కాగా, హర్‌పాల్‌కు మానసిక సమస్యలు ఉన్నాయని, తరచూ నానమ్మ ఊర్మిళతో గొడవపడేవాడని మనవళ్లు పోలీసులకు చెప్పారు. కొద్దిరోజుల క్రితం తన మాటలకు కోపగించుకుని తాతయ్య తమ నానమ్మను చెంపపై కొట్టాడని కూడా వారు వెల్లడించారు.నిందితుడు హర్‌పాల్‌ను అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. చాలాకాలంగా కొనసాగుతున్న కుటుంబ కలహాలే ఈ హత్యకు దారితీసి ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారి నుంచి వాంగ్మూలాలు సేకరిస్తున్నారు.

# తమిళనాట మారుతున్న రాజకీయం,స్థానిక ఎన్నికల వేళ

టీవీకేలోకి డీఎంకే, అన్నాడీఎంకే నేతలు

తమిళనాట త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

అధికార టీవీకే పార్టీలోకి పెరుగుతున్న వలసలు

పశ్చిమ జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తున్న చేరికల జోరు

స్థానిక ఎన్నికల్లోనూ టీవీకే గెలుస్తుందన్న అంచనాలు



తమిళనాడులో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వెలువడనుందన్న అంచనాల నడుమ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలోకి ప్రతిపక్షాలైన డీఎంకే, అన్నాడీఎంకేల నుంచి నేతలు, కార్యకర్తలు వలస వెళ్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని పశ్చిమ జిల్లాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్య విజయం సాధించి అధికారంలోకి రావడం, పార్టీ ప్రభావం రోజురోజుకు విస్తరిస్తుండటంతో క్షేత్రస్థాయి నేతలు తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నారు. ఈ వలసలు డీఎంకే, అన్నాడీఎంకే పార్టీ వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.ఇటీవల పలువురు కీలక నేతలు టీవీకేలో చేరారు. ఈరోడ్ జిల్లాకు చెందిన డీఎంకే రాష్ట్ర స్థాయి ఫంక్షనరీ ఎల్లపాలయం ఆర్. శివకుమార్, నమక్కల్ తూర్పు జిల్లా కోశాధికారి ఏకే బాలచందర్, రాశిపురం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు రామ్‌కుమార్, 'గేట్' తంగవేల్ వీరిలో ఉన్నారు. అన్నాడీఎంకే నుంచి మాజీ మంత్రి కేవీ రామలింగం కూడా సీనియర్ మంత్రి కేఏ సెంగోట్టయార్ సమక్షంలో టీవీకేలో చేరారు.ఈ వలసలు ఆరంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో దక్షిణ, మధ్య జిల్లాల నుంచి మరిన్ని చేరికలు ఉండొచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రకటిస్తే అసెంబ్లీ ఫలితాలే పునరావృతం అవుతాయనే భావన క్షేత్రస్థాయి నేతల్లో బలంగా ఉందని, అందుకే అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఓ విశ్లేషకుడు తెలిపారు.

# వడగాల్పులకు 3,000 కోళ్లు బలి, పిడుగుపాటుకు యువకుడు, 30 గొర్రెల మృతి

తెలంగాణలో 44.5 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు

వడదెబ్బకు వనపర్తి జిల్లాలో వేల కోళ్లు మృత్యువాత

రానున్న మూడు రోజులు ఎండలు మరింత పెరిగే అవకాశం

అండమాన్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు



తెలంగాణలో విపరీత వాతావరణ పరిస్థితులు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. ఒకవైపు భానుడి ప్రతాపంతో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండగా, మరోవైపు అకాల వర్షాలు, పిడుగులతో తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఎండల తీవ్రతకు వేలాది కోళ్ల ప్రాణాలు కోల్పోగా, పిడుగుపాటుకు ఓ యువకుడు, మూగజీవాలు బలయ్యాయి.శనివారం ఆదిలాబాద్ జిల్లా బోరాజ్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా 44.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ 42-43 డిగ్రీల ఉష్ణోగ్రతలతో నగరం నిప్పుల కొలిమిలా మారింది. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ ఎండల తీవ్రతకు వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని ఓ కోళ్లఫారంలో సుమారు 3,000 కోళ్లు మృత్యువాత పడ్డాయి.మరోవైపు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మార్కెట్ యార్డుల్లోని ధాన్యం రాశులు తడిసి నీటిలో కొట్టుకుపోయాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో పొలంలో పంటను కాపాడుకునే ప్రయత్నంలో పిడుగుపాటుకు గురై నగేష్ (26) అనే యువకుడు మరణించాడు. కొల్లాపూర్ మండలంలో మరో ఘటనలో పిడుగుపాటుకు 30 గొర్రెలు బలయ్యాయి.కాగా, నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాయని, మే 26వ తేదీకి అటుఇటుగా కేరళను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలోని అల్పపీడనం బలహీనపడిందని, ఆదివారం రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురవొచ్చని పేర్కొంది.

# విచారణలో బండి భగీరథ్ తన నేరాన్ని అంగీకరించాడు


సైబరాబాద్ సీపీ

బండి భగీరథ్‌ను అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు

బాలికపై లైంగికదాడి ఆరోపణలతో పోక్సో చట్టం కింద కేసు

విచారణలో నేరం అంగీకరించాడని వెల్లడించిన పోలీసులు

14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు



బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ విచారణలో తన నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేశ్ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక ప్రకటన విడుదల చేశారు. బాధితురాలైన బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 8న సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం, ఇతర సాక్షులను విచారించిన తర్వాత, ఈ కేసుకు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 64 (2) (ఎ)తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5 (1), 6లను జోడించినట్లు వివరించారు.కేసు దర్యాప్తును పర్యవేక్షించేందుకు కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌ను నియమించారు. నిందితుడిని పట్టుకోవడం కోసం కరీంనగర్, ఢిల్లీతో పాటు అతడు తరచూ వెళ్లే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. అంతేకాకుండా, దర్యాప్తు అధికారి లుక్ అవుట్ సర్క్యులర్ కూడా జారీ చేశారు.ఈ క్రమంలో, మంచాలలోని టెక్ పార్క్ సమీపంలో నిందితుడు ఉన్నాడన్న కచ్చితమైన సమాచారంతో పోలీసులు నాకాబందీ నిర్వహించారు. మే 16న రాత్రి 8:15 గంటల సమయంలో నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ భగీరథ్‌ను అదుపులోకి తీసుకుని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించింది. అక్కడ 'పంచ సాక్షుల' సమక్షంలో విచారించగా భగీరథ్ నేరం చేసినట్లు అంగీకరించాడని కమిషనర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య పరీక్షల అనంతరం అతడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కోర్టు అతడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే.

# పోక్సో కేసు: బండి భగీరథ్‌కు 14 రోజుల రిమాండ్

చర్లపల్లి జైలుకు తరలింపు

మే 29 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ

మేడ్చల్ కోర్టు ఉత్తర్వులు

శనివారం రాత్రి అప్పా జంక్షన్ వద్ద భగీరథ్‌ను

అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు

కొడుకును తానే పోలీసులకు

అప్పగించానని బండి సంజయ్ ప్రకటన



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌కు న్యాయమూర్తి పోక్సో కేసులో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. శనివారం రాత్రి నాటకీయ పరిణామాల మధ్య అరెస్టయిన ఆయనను, మేడ్చల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మే 29 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం పోలీసులు భగీరథ్‌ను చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు తొలుత సాధారణ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినప్పటికీ, తర్వాత తీవ్రమైన పోక్సో చట్టంలోని సెక్షన్ 5(శ్రీ) రెడ్ విత్ సెక్షన్ 6 కిందకు మార్చారు.శనివారం రాత్రి 8:15 గంటల సమయంలో హైదరాబాద్‌లోని అప్పా జంక్షన్ వద్ద భగీరథ్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి రెండు గంటలకు పైగా విచారించారు. అక్కడి నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు పూర్తి చేసి, అర్ధరాత్రి సమయంలో మేడ్చల్ మేజిస్ట్రేట్ నివాసంలో హాజరుపరిచారు.భగీరథ్ అరెస్ట్‌పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. గాలింపు చర్యల తర్వాత నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, కేంద్ర మంత్రి బండి సంజయ్ దీనిపై స్పందిస్తూ, "చట్టం, న్యాయవ్యవస్థపై గౌరవంతో, ఈరోజు మా న్యాయవాదుల ద్వారా నా కొడుకు బండి భగీరథ్‌ను విచారణ కోసం తెలంగాణ పోలీసుల ముందు హాజరుపరిచాను. నా కొడుకు ఎలాంటి తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడు" అని మీడియాకు తెలిపారు.

## ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఘోర అగ్నిప్రమాదం

రాజస్థాన్‌లోని కోటా సమీపంలో ఘటన

బీ-1 ఏసీ కోచ్‌లో చెలరేగిన మంటలు

68 మంది ప్రయాణికులు సురక్షితం

మంటలు వ్యాపించిన బోగీని వేరు చేసిన రైల్వే అధికారులు

ప్రయాణికులను ఇతర కోచ్‌లలోకి మార్చి ప్రయాణం కొనసాగింపు



రాజస్థాన్‌లో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లోని ఓ ఏసీ కోచ్‌లో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అధికారులు సకాలంలో స్పందించడంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని రైల్వే అధికారులు తెలిపారు.కేరళలోని తిరువనంతపురం నుంచి ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్‌కు వెళ్తున్న 12431 రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం 5:15 గంటల సమయంలో రాజస్థాన్‌లోని కోటా సమీపంలో ఉన్న విక్రమ్‌గఢ్ అలోట్ రైల్వే స్టేషన్ వద్ద రైలు బీ-1 ఏసీ కోచ్‌లో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో కోచ్‌లో 68 మంది ప్రయాణికులు ఉన్నారు.వెంటనే అప్రమత్తమైన రైల్వే సిబ్బంది మంటలు వ్యాపించిన కోచ్‌ను రైలు నుంచి వేరు చేశారు. ముందుజాగ్రత్త చర్యగా ఓవర్ హెడ్ ఎలక్ట్రిక్ వైర్ల (రాఎజు) సరఫరాను నిలిపివేశారు. బోగీ నుంచి దట్టమైన నల్లటి పొగలు భారీగా ఎగసిపడ్డాయి. ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించి, ఇతర కోచ్‌లలోకి మార్చారు. కోటా స్టేషన్‌లో ప్రయాణికుల కోసం మరో అదనపు కోచ్‌ను జతచేస్తామని అధికారులు ప్రకటించారు.

## వాహనదారులకు షాక్,మళ్లీ పెరిగిన సీఎన్‌జీ ధరలు

కేజీ సీఎన్‌జీపై రూ.1 పెంపు

రెండు రోజుల్లో రెండోసారి పెరిగిన ధరలు

మొత్తంగా రూ.3 అదనపు భారం

ఢిల్లీలో కేజీ ధర రూ.80.09



వాహనదారులపై ఇంధన భారం మరింత పెరిగింది. సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచింది. కేజీకి ఒక రూపాయి చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల వ్యవధిలో సీఎన్‌జీ ధరలు రెండోసారి పెరిగాయి. శుక్రవారం కూడా కేజీ గ్యాస్‌పై రూ.2 చొప్పున పెంచారు. దీంతో మూడు రోజుల వ్యవధిలో సీఎన్‌జీ వాహనదారులపై రూ.3 అదనపు భారం పడినట్లయింది.తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధర కేజీ రూ.80.09కి చేరింది. నోయిడా-గాజియాబాద్ ప్రాంతంలో ఈ రేటు రూ.88.70గా నమోదైంది. ముంబయిలో రూ.84.09కి, హైదరాబాద్‌లో రూ.100కు చేరింది. పశ్చిమాసియా యుద్ధం, హర్మూజ్ జలసంధిలో ఆంక్షల నేపథ్యంలో గ్యాస్, చమురు ట్యాంకర్లు నిలిచిపోయిన విషయం తెలిసిందే. దీంతో అంతర్జాతీయ ఉత్పత్తి, సరఫరా దెబ్బతిన్నాయి. దీంతో ఇంధన కొరత ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగాయి. ఫలితంగా దేశీయంగానూ ధరల పెంపు అనివార్యమైంది.

## ఉద్యోగాల పేరుతో భారీ మోసం,బీటెక్ విద్యార్థిపై కేసు

ఉద్యోగాల పేరుతో సహచర విద్యార్థులను మోసం చేసిన బీటెక్ స్టూడెంట్

స్టార్టప్ కంపెనీలో ఇంటర్న్‌షిప్ ఆశ చూపి భారీ వసూళ్లు

దాదాపు రూ.1.5 కోట్లు కాజేసినట్టు ఆరోపణలు

కడపకు చెందిన విజయ్ నరసింహపై మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు

కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు




సహచర విద్యార్థుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఓ బీటెక్ విద్యార్థి భారీ మోసానికి పాల్పడిన ఘటన గుంటూరు జిల్లా మంగళగిరిలో వెలుగుచూసింది. స్టార్టప్ కంపెనీలో ఉద్యోగాలు, ఇంటర్న్‌షిప్‌లు ఇప్పిస్తానని నమ్మించి పలువురు విద్యార్థుల నుంచి ఏకంగా రూ.1.5 కోట్లకు పైగా వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం బయటపడింది.కడపకు చెందిన విజయ్ నరసింహ మంగళగిరి పరిధిలోని ఓ యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. తాను ఓ స్టార్టప్ కంపెనీ నిర్వహిస్తున్నానని, అందులో ఉద్యోగాలు ఇప్పిస్తానని తోటి విద్యార్థులను నమ్మబలికాడు. అతని మాటలు విశ్వసించిన పలువురు విద్యార్థులు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించారు.రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు రాకపోవడంతో అనుమానం వచ్చిన విద్యార్థులు తాము మోసపోయామని గ్రహించారు. దీంతో శనివారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో విజయ్ నరసింహపై ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మోసంలో ఎంత మంది బాధితులు ఉన్నారు, డబ్బు ఎలా వసూలు చేశాడనే పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కానున్నాయి.

# విజయవాడ నుంచి హైదరాబాద్‌కు గంటే ప్రయాణం..

## 220 కి.మీ స్పీడ్‌తో కొత్త రైలు

## .. వందే భారత్ కన్నా ఫాస్ట్..



భారతీయ రైల్వే రవాణా వ్యవస్థలో మరో విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా విజయవంతంగా నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల కంటే వేగవంతమైన, అత్యంత అధునాతన రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వే బోర్డు అధికారికంగా ఆమోదం తెలిపింది. 2027-28 కోచ్ ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా గంటకు 220 కిలోమీటర్ల డిజైన్ వేగంతో ప్రయాణించే రెండు కొత్త రైలు సెట్లను తయారు చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం భారతీయ రైల్వేను అంతర్జాతీయ సెమీ-హై-స్పీడ్ ప్రమాణాలకు మరింత చేరువ చేయడమే కాకుండా, దేశీయ ప్రయాణ అనుభవాన్ని పూర్తిగా మార్చివేయనుంది.ప్రస్తుతం భారతదేశంలో అత్యంత వేగవంతమైన రైలుగా గుర్తింపు పొందిన వందే భారత్ గరిష్టంగా గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. అయితే కొత్తగా రాబోతున్న ఈ రైలు సెట్లు గంటకు 220 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రూపొందించబడతాయి, వీటి నిర్వహణ వేగం గంటకు 200 కిలోమీటర్లుగా ఉండవచ్చు. ఈ రైళ్ల తయారీ బాధ్యతను చెన్నైలోని ప్రతిష్టాత్మక ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (×జఖీ) కి అప్పగించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒక్కో రైలులో 16 కోచ్‌లు ఉంటాయి. వీటిని బ్రాడ్-గేజ్ పట్టాలపై నడిచేలా అత్యాధునిక సాంకేతికతతో నిర్మిస్తారు.ఈ కొత్త రైళ్ల నిర్మాణంలో కేవలం వేగం మాత్రమే కాకుండా, ప్రయాణీకుల సౌకర్యానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. అధిక వేగాన్ని తట్టుకుని, మన్నికగా ఉండేందుకు వీటిని ప్రత్యేక స్టీల్ బాడీతో రూపొందిస్తారు. రైలు మొత్తం ఎయిర్ కండిషన్డ్ చైర్ కార్ కాన్ఫిగరేషన్‌తో ఉంటుంది. ప్రయాణీకులకు విలాసవంతమైన అనుభూతిని అందించేందుకు రిక్లైనింగ్ సీట్లు, అధునాతన ఆన్‌బోర్డ్ ప్యాసింజర్ సమాచార వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్‌లో సంచలనం సృష్టిస్తున్న రాపిడో.. రోజుకు లక్షల రైడ్లు ఎలా సాధ్యం హైదరాబాద్‌లో సంచలనం సృష్టిస్తున్న రాపిడో.. రోజుకు లక్షల రైడ్లు ఎలా సాధ్యంఅక్టోబర్ 2024లోనే ఈ హై-స్పీడ్ రైలు సెట్ల రూపకల్పన, తయారీ కోసం ఐసిఎఫ్, బిఈఎంఎల్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టులో ఒక్కో కోచ్ తయారీకి సుమారు 27.86 కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని అంచనా, దీనివల్ల మొత్తం కాంట్రాక్టు విలువ 866.87 కోట్ల రూపాయలకు చేరుకుంది. భారతీయ రైల్వే ఆధునీకరణలో భాగంగా చేపట్టిన ఈ చర్యలు రాబోయే కాలంలో ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించనున్నాయి. ప్రస్తుతం ఉన్న ట్రాక్ పరిమితుల కారణంగా దేశంలో చాలా రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల లోపు వేగంతోనే నడుస్తున్నాయి.ఈ కొత్త రైళ్ల రాకతో మౌలిక సదుపాయాలను కూడా మెరుగుపరిచే అవకాశం ఏర్పడుతుంది. వేగం, భద్రత, సౌకర్యం కలగలిసిన ఈ కొత్త రైలు సెట్లు భారతీయ రైల్వే ప్రయాణ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించబోతున్నాయి. భవిష్యత్తులో గంటకు 200 కిలోమీటర్లకు పైగా వేగంతో వెళ్లే రైళ్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా దేశీయ అనుసంధానాన్ని మరింత పటిష్టం చేయాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. దీనివల్ల ప్రయాణీకులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి ప్రయాణ అనుభవం సొంతమవుతుంది.

**విజయవాడ- హైదరాబాద్ ప్రయాణం కొత్త రైలు వస్తే ఎలా ఉంటుంది..**విజయవాడ - హైదరాబాద్ మధ్య కొత్తగా రాబోతున్న గంటకు 220 కిమీ వేగంతో ప్రయాణించే రైలు అందుబాటులోకి వస్తే, ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుతం విజయవాడ - హైదరాబాద్ మధ్య దూరం సుమారు 310 కిలోమీటర్ల నుండి 350 కిలోమీటర్ల వరకు ఉంటుంది (తీసుకునే మార్గాన్ని బట్టి). ఒకవేళ ఈ కొత్త రైలు తన గరిష్ట నిర్వహణ వేగం అయిన గంటకు 200 కిమీ వేగంతో ప్రయాణించగలిగితే, సిద్ధాంతపరంగా ఈ ప్రయాణానికి 1 గంట 30 నిమిషాల నుండి 2 గంటల సమయం మాత్రమే పడుతుంది. అయితే, వాస్తవ పరిస్థితుల్లో వేగం పెరగడం అనేది కేవలం రైలు సామర్థ్యం మీద మాత్రమే కాకుండా, పట్టాల నాణ్యత మరియు సిగ్నలింగ్ వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది.ప్రస్తుతం మన దేశంలో ట్రాక్ పరిమితుల కారణంగా చాలా రైళ్లు గంటకు 160 కిమీ వేగంతోనే నడుస్తున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వేగవంతమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ నుండి సికింద్రాబాద్ చేరుకోవడానికి సుమారు 4 గంటల 30 నిమిషాల నుండి 5 గంటల సమయం తీసుకుంటోంది. అంటే కొత్త హై-స్పీడ్ రైళ్లు, మెరుగుపరచబడిన ట్రాక్ వ్యవస్థ అందుబాటులోకి వస్తే, ప్రస్తుత ప్రయాణ సమయంలో సగానికి పైగా ఆదా అయ్యే అవకాశం ఉంది.భారతీయ రైల్వే ప్రణాళికల ప్రకారం, కేవలం రైలు వేగాన్ని పెంచడమే కాకుండా, దానికి తగ్గట్టుగా పట్టాలను కూడా ఆధునీకరిస్తున్నారు. ఈ 220 కిమీ వేగంతో వెళ్లే రైళ్లు 2027-28 నాటికి పట్టాలెక్కుతాయని అంచనా. ఈ రైళ్లు అందుబాటులోకి వస్తే విజయవాడ - హైదరాబాద్ వంటి రద్దీ మార్గాల్లో ప్రయాణం విమాన ప్రయాణంతో సమానమైన వేగంతో, తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చు. ఇది రెండు నగరాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది.

# ఇన్వెస్టర్లకు పండగే

## బెంగళూరులోని ఈ ప్రాంతాల్లో ఆస్తుల విలువ భారీగా జంప్!



బెంగళూరు అంటేనే ట్రాఫిక్ కష్టాలు, ఐటీ కంపెనీలు గుర్తొస్తాయి. కానీ ఇప్పుడు సిటీ ముఖచిత్రాన్ని మార్చేస్తూ 'నమ్మ మెట్రో' బ్లూ లైన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ మెట్రో లైన్ కేవలం ప్రయాణ సౌకర్యాన్ని మాత్రమే కాదు, రియల్ ఎస్టేట్ రంగంలో కూడా పెద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , ఎయిర్‌పోర్ట్ రోడ్ పరిసరాల్లో ఆస్తుల ధరలు ఏకంగా 20 శాతం నుంచి 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు బ్లూ లైన్ అంటే ఏమిటి దీని ప్రత్యేకతలేంటిబ్లూ లైన్ మెట్రో అనేది దాదాపు 58.19 కిలోమీటర్ల పొడవైన భారీ కారిడార్. ఇది నగరం యొక్క దక్షిణ ప్రాంతాన్ని ఉత్తరాన ఉన్న కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంతో నేరుగా కలుపుతుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తున్నారు.. సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుంచి కె.ఆర్ పురం వరకు. కె.ఆర్ పురం నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు.సుమారు ₹15,000 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ మార్గంలో మొత్తం 29 నుంచి 32 స్టేషన్లు ఉండబోతున్నాయి.ఐటీ హబ్‌లలో పెరగనున్న డిమాండ్బ్లూ లైన్ ప్రధానంగా ఐటీ కంపెనీలకు నిలయమైన బెల్లందూర్ మీదుగా వెళ్తుంది. 2021లో ఇక్కడ చదరపు అడుగు ధర ₹6,800 ఉండగా, ఇప్పుడు అది ₹8,000 మార్కును దాటేసింది. హెబ్బాల్: భవిష్యత్తు ఇన్వెస్ట్‌మెంట్ జోన్లుకె.ఆర్ పురం ఇప్పుడు కేవలం ఒక ట్రాన్సిట్ స్టేషన్ మాత్రమే కాదు, ఒక మెయిన్ డెవలప్‌మెంట్ జోన్‌గా మారుతోంది. ఇక్కడ ప్రాపర్టీ ధరలు 22-30% పెరగవచ్చని మార్కెట్ వర్గాల టాక్. ఇక హెబ్బాల్ విషయానికి వస్తే, ఇది ఐటీ పార్కులకు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో ఉండటం వల్ల ఇక్కడ విల్లా ప్రాజెక్టులు, బిజినెస్ పార్కులు పుట్టుకొస్తున్నాయి. ఎయిర్‌పోర్ట్ దగ్గర ఉండటం, మెట్రో లైన్ తోడవడంతో భవిష్యత్తులో ఇక్కడ ఇంటర్నేషనల్ లెవల్ లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్ హబ్‌లు రానున్నాయి.మొత్తానికి బెంగళూరు మెట్రో బ్లూ లైన్ పూర్తయితే, మెట్రో స్టేషన్‌కు 500-800 మీటర్ల లోపు ఉన్న ఆస్తుల విలువ గతంతో పోలిస్తే 50% నుంచి 70% వరకు పెరిగే ఛాన్స్ ఉంది. కాబట్టి బెంగళూరులో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఇదే సరైన సమయం!

# అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు

## డబుల్ గేమ్ మొదలు పెట్టిన చైనా

## గగ్గోలుపెడుతున్న ట్రంప్



పశ్చిమాసియాలో శాంతి స్థాపన కోసం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు ప్రస్తుతం ఒక క్లిష్ట దశకు చేరుకున్నాయి. ముఖ్యంగా పాకిస్తాన్ ఆతిథ్యమిస్తున్న ఇస్లామాబాద్ చర్చలపై ప్రపంచ దేశాల దృష్టి నెలకొన్నప్పటికీ.. ఆ దేశంపై ప్రశంసల కంటే విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. లెబనాన్‌ను ఈ కాల్పుల విరమణ పరిధిలోకి తీసుకురావడంలో విఫలం కావడం పాకిస్తాన్‌కు ఒక పెద్ద లోటుగా మారింది. ఒకవేళ ఈ చర్చలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోతే, అంతర్జాతీయ వేదికపై పాకిస్తాన్ పరపతి మరింత దెబ్బతినడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే, ఈ మొత్తం వ్యవహారంలో చైనా అనుసరిస్తున్న "ద్వంద్వ వ్యూహం" ఇప్పుడు పెను సంచలనంగా మారింది.అమెరికా, ఇరాన్‌లను శాంతి చర్చల మేజా వద్దకు తీసుకువచ్చిన ఘనతను చైనా తన ఖాతాలో వేసుకున్నప్పటికీ, తెర వెనుక అది చేస్తున్న రాజకీయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రెండు వారాల తాత్కాలిక యుద్ధ విరమణ సమయంలో ఇరు దేశాల మధ్య చర్చలు జరుగుతుండగా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఒప్పందం కుదరకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇప్పటికే హెచ్చరించారు. ఈ ఉత్కంఠభరిత వాతావరణంలో రహస్యంగా ఇరాన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తోందని అమెరికా గూఢచార సంస్థలు సంచలన నివేదికలను వెల్లడించాయి.సీఎన్ఎన్ కథనం ప్రకారం.. చైనా త్వరలోనే ఇరాన్‌కు అధునాతన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను పంపేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా 'మాన్‌పాడ్స్' అని పిలిచే, భుజంపై మోసుకెళ్లి విమానాలను కూల్చివేసే యాంటీ-ఎయిర్ మిసైల్ వ్యవస్థలను ఇరాన్‌కు అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ రవాణా నేరుగా కాకుండా, ఇరు దేశాలకు సన్నిహితంగా ఉండే మూడవ దేశం ద్వారా రహస్యంగా జరగవచ్చని ఇంటెలిజెన్స్ సమాచారం సూచిస్తోంది. ఒకవైపు ప్రపంచానికి శాంతి దూతగా కనిపిస్తూనే, మరోవైపు యుద్ధానికి అవసరమైన సామాగ్రిని సరఫరా చేయడం చైనా అనుసరిస్తున్న డబుల్ గేమ్‌కు నిదర్శనమని భావిస్తోంది.చైనాతో రహస్యంగా జతకట్టిన ఇరాన్.. అమెరికాకు బిగ్ షాక్..హోర్ముజ్ జలసంధి వేదికగా డాలర్ ఆధిపత్యానికి చెక్..చైనాతో రహస్యంగా జతకట్టిన ఇరాన్.. దీనిని "యాక్సిస్ ఆఫ్ ఆటోక్రసీ" వ్యూహంలో భాగంగా చూడవచ్చు. రష్యా, ఉత్తర కొరియా, ఇరాన్ వంటి దేశాలతో తన బంధాన్ని బలోపేతం చేసుకోవడం ద్వారా అమెరికా యొక్క ప్రపంచ ఆధిపత్యాన్ని సవాల్ చేయడమే చైనా అసలు లక్ష్యం.అంతేకాకుండా, హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించడం చైనా ఆర్థిక ప్రయోజనాలకు అత్యంత కీలకం. అందుకే బహిరంగంగా శాంతి మంతరాలు పఠిస్తూ, రహస్యంగా సైనిక సహాయం అందిస్తూ రెండు వైపులా లాభపడాలని బీజింగ్ భావిస్తోంది.అయితే, ఈ ఆరోపణలను వాషింగ్టన్‌లోని చైనా దౌత్య కార్యాలయం తీవ్రంగా ఖండించింది. తాము ఏనాడూ ఏ పక్షానికీ ఆయుధాలు సరఫరా చేయలేదని, అమెరికా ఇంటెలిజెన్స్ నివేదికలు "అసత్యం" అని కొట్టిపారేసింది. ఈ దౌత్యపరమైన వాదోపవాదాల మధ్య, ఇస్లామాబాద్ చర్చలు సఫలమై శాంతి వర్ధిల్లుతుందా లేక చైనా రహస్య వ్యూహాల వల్ల మళ్ళీ యుద్ధ జ్వాలలు ఎగిసిపడతాయా అన్నది వేచి చూడాల్సిందే.

# కరోనా, యుద్ధాలు, ఇంధన సంక్షోభం

## మళ్లీ పేదరికంలోకి ప్రపంచం



మోదీ సంచలన వ్యాఖ్యలు! ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభ పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తన ఐదు దేశాల యూరప్ పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్‌లోని ది హేగ్ లో భారత సంతతిని ఉద్దేశించి ఆయన సంచలన ప్రసంగం చేశారు. "మొదట కరోనా మహమ్మారి వచ్చింది, ఆ తర్వాత యుద్ధాలు మొదలయ్యాయి, ఇప్పుడు తీవ్రమైన ఇంధన సంక్షోభం నడుస్తోంది. ఈ దశాబ్దం అంతా ప్రపంచానికి ఒక విపత్తుల దశాబ్దంగా మారుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఈ సంక్షోభాలను గనుక త్వరగా అదుపు చేయకపోతే, గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం సాధించిన ప్రగతి అంతా తుడిచిపెట్టుకుపోయి, కోట్లాది మంది ప్రజలు మళ్లీ తీవ్ర పేదరికంలోకి నెట్టబడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. దేశంలో పెరిగిన ఇంధన ధరలు.. లీటరుకు రూ. 3 పెంపు! అంతర్జాతీయంగా ముడిచమురు సంక్షోభం ముదురుతున్న తరుణంలో, దేశీయంగా నాలుగు సంవత్సరాల విరామం తర్వాత ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ. 3 మేర పెంచాయి. ఈ తాజా పెంపుతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 97.77 కు, డీజిల్ ధర రూ. 90.67 కు చేరుకుంది. స్థానిక పన్నులను బట్టి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో ఈ ధరలు మరికొంత ఎక్కువగా ఉన్నాయి. ఈ చమురు ధరల పెంపు ప్రభావం కేవలం వాహనదారులపైనే కాకుండా.. రవాణా ఛార్జీలు, నిత్యావసర వస్తువులు, వ్యవసాయం , తయారీ రంగాల ఇన్‌పుట్ ఖర్చులపై పడి రాబోయే రోజుల్లో ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ౹ాశీషవతీవం దీఎ నాకు గారు మైక్ ఇవ్వలేదు. కానీ నా విజ్ఞప్తి ఇదే। ప్రతిపక్షాల విమర్శలు.. కేంద్రం ఏమంటోంది? మరోవైపు ఈ పెట్రోల్ ధరల పెంపుపై రాజకీయ రచ్చ మొదలైంది. కీలక రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రభుత్వం ఈ ధరల భారాన్ని ప్రజలపై మోపిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అయితే అధికార పక్షం బీజేపీ ఈ నిర్ణయాన్ని సమర్థించుకుంది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ వివాదం కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నా.. దాదాపు 76 రోజుల పాటు ప్రభుత్వ చమురు సంస్థలు ఆ భారాన్ని భరించి దేశ ప్రజలను కాపాడాయని, ఇప్పుడు చాలా పరిమితంగా, తప్పనిసరి పరిస్థితుల్లోనే స్వల్పంగా పెంచాల్సి వచ్చిందని స్పష్టం చేసింది. ప్రధాని మోదీ 'పొదుపు' మంత్రం యూరప్ పర్యటనకు వెళ్లే ముందు హైదరాబాద్ వేదికగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు కొన్ని స్వచ్ఛంద పొదుపు సూత్రాలను ప్రతిపాదించారు. ఇంధనాన్ని ఆదా చేయడం, విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడటం కూడా ఒక రకమైన 'దేశభక్తి' అని ఆయన అభివర్ణించారు. ఇందుకోసం ప్రజలు కొన్ని అలవాట్లను మార్చుకోవాలని కోరారు.. సాధ్యమైనంత వరకు ఐటీ , ఇతర ఉద్యోగులు 'వర్క్ ఫ్రమ్ హోమ్' చేయాలి. అనవసరమైన విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి. బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలి. వ్యక్తిగత వాహనాలకు బదులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, కార్‌పూలింగ్ వంటి మార్గాలను ఎంచుకోవాలి. అసలు ఈ సంక్షోభానికి కారణం ఏమిటి? ప్రస్తుత అంతర్జాతీయ చమురు సంక్షోభానికి ప్రధాన కారణం ఇరాన్ దేశం 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' జలసంధిని మూసివేయడమే. ప్రపంచవ్యాప్తంగా జరిగే మొత్తం ముడిచమురు వ్యాపారంలో దాదాపు 20 శాతం ఇంధన రవాణా ఈ మార్గం గుండానే జరుగుతుంది. అంతర్జాతీయ ఇంధన సంస్థ దీనిని ప్రపంచ చమురు మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద సరఫరా అంతరాయంగా పేర్కొంది. భారతదేశం తన అవసరాలకు కావాల్సిన చమురులో 90 శాతం దిగుమతుల పైనే ఆధారపడుతోంది. అందులోనూ సగం సరఫరా ఈ జలసంధి గుండానే రావాల్సి ఉండటంతో భారత్‌పై దీని ప్రభావం అత్యంత తీవ్రంగా చూపిస్తోంది. అందుకే ఆసియాలోని మిగిలిన దేశాల తరహాలోనే (ఫిలిప్పీన్స్ ఎనర్జీ ఎమర్జెన్సీ, జపాన్ అత్యవసర నిల్వల విడుదల) భారత్ కూడా ముందు జాగ్రత్తగా ఇంధన పొదుపు చర్యలపై దృష్టి పెట్టింది.

# చర్చలు విఫలం

## ఏం జరగబోతోందనే టెన్షన్ లో పశ్చిమాసియా



పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన సుదీర్ఘ శాంతి చర్చలు విఫలమయ్యాయి. పాకిస్థాన్ లోని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ స్పీకర్ ఘాలిబాఫ్ బృందాల మధ్య 21 గంటల పాటు చర్చలు జరిగాయి. అయితే, ఎలాంటి ఒప్పందం కుదరకుండానే అర్ధాంతరంగా ముగిశాయి. పశ్చిమాసియాలో 14 రోజులుగా అమలవుతున్న కాల్పుల విరమణ గడువు ముగియడానికి కొన్ని గంటల ముందే ఈ పరిణామం చోటుచేసుకోవడంతో, ఇప్పుడు ఏం జరగబోతోందన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.మూడు ఆప్షన్ లు..చర్చలు విఫలమవడంతో మూడు ప్రధాన పరిణామాలు చోటుచేసుకోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొదటిది.. కాల్పుల విరమణ ముగిసిన వెంటనే మళ్లీ యుద్ధం ప్రారంభం కావడం. ఇప్పటికే ఇరాన్ తన క్షిపణులను సిద్ధం చేసుకుందన్న సమాచారంతో అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు అప్రమత్తమయ్యాయి. ఇది ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉంది.పట్టువీడని ఇరు దేశాలు..చర్చల సందర్భంగా తమపై విధించిన ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని ఇరాన్ పట్టుబట్టగా, హోర్ముజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత రవాణాకు హామీ ఇవ్వడంతో పాటు చైనా నుంచి ఆయుధాలు తీసుకోవడం ఆపాలని అమెరికా షరతు విధించింది. తమ తమ డిమాండ్ల విషయంలో రెండు దేశాలు వెనక్కి తగ్గకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. శాంతి ప్రయత్నాలు బెడిసికొట్టడంతో ఇప్పుడు అందరి దృష్టి కాల్పుల విరమణ తర్వాత పశ్చిమాసియాలో జరగబోయే పరిణామాలపైనే కేంద్రీకృతమై ఉంది.

# సున్నా నుంచి కోట్లు సంపాదించడం ఎలా





చండీగఢ్‌లో ' వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసారి మన లోకల్ సక్సెస్ స్టోరీలకే ఈ ఈవెంట్ పెద్దపీట వేసింది. ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన ఎంతోమంది స్టార్టప్ ఫౌండర్లు తమ అనుభవాలను ఇక్కడ పంచుకుంటున్నారు. చిన్నపాటి సైడ్ ప్రాజెక్టులతో ప్రయాణాన్ని మొదలుపెట్టి, కోట్లాది రూపాయల టర్నోవర్ సాధించే స్థాయికి ఎలా ఎదిగారో వివరిస్తూ.. కొత్త ఎంటర్‌ప్రెన్యూర్లకు పక్కా గైడెన్స్ ఇస్తున్నారు.సున్నా నుంచి వందకు ఎలా చేరుకోవాలో ఈ ఈవెంట్ ద్వారా తెలుసుకోవచ్చు. కేవలం రూ. 50 వేల పెట్టుబడితో ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఎంతోమంది లీడర్లు ఇక్కడ తమ కథనాలను పంచుకున్నారు. పట్టుదల, సరైన నిర్ణయాలతో చిన్న ఐడియాలను లాభదాయకమైన వ్యాపారాలుగా ఎలా మార్చుకోవచ్చో వారు నిరూపించారు. కొత్తగా బిజినెస్ స్టార్ట్ చేయాలనుకునే వారికి వీరి సలహాలు ఒక పక్కా రోడ్ మ్యాప్‌లా ఉపయోగపడతాయి.బిజినెస్ గ్రోత్ సీక్రెట్స్: ౹ఆజుజూచీ చండీగఢ్‌లో ఫౌండర్ల సక్సెస్ మంత్రాలుమొదటి వంద మంది కస్టమర్లను ఎలా సంపాదించాలనేది ఈ ఈవెంట్‌లో ప్రధానంగా చర్చకు వచ్చింది. భారీ మార్కెటింగ్ ఖర్చులు లేదా పెద్ద పెద్ద ఫండింగ్‌ల మీద ఆధారపడకుండా.. కేవలం మౌత్ టాక్, డైరెక్ట్ కాంటాక్ట్స్ ద్వారా బిజినెస్‌ను ఎలా వేగంగా పెంచుకోవచ్చో ఫౌండర్లు వివరించారు. వ్యాపారం ప్రారంభ దశలో ఉన్నప్పుడు ఇలాంటి చిన్న చిన్న టెక్నిక్స్‌తోనే అద్భుతాలు చేయవచ్చని వారు సూచించారు.వ్యాపార దశపెట్టుబడి వ్యూహం ప్రధాన లక్ష్యంప్రారంభ దశ (సీడ్) ₹50 వేల సొంత పొదుపు ప్రొడక్ట్ మార్కెట్ ఫిట్‌తొలి దశ వృద్ధి

లాభాలు మరియు బూట్‌స్ట్రాపింగ్ఆదాయం పెంచుకోవడం మార్కెట్ విస్తరణఅంతర్గత నిధులుమార్కెట్ విస్తరణసక్సెస్ కావాలంటే ఎప్పుడూ భారీ ఫండింగ్ ఉండాల్సిన అవసరం లేదని ఈ విజయగాథలు నిరూపిస్తున్నాయి. చండీగఢ్‌లోని ఎన్నో లాభదాయకమైన కంపెనీలు ఇంట్లోనే చిన్న సైడ్ బిజినెస్‌లుగా మొదలైనవే. ఖర్చులను అదుపులో ఉంచుకుంటూ, తెలివైన ప్లానింగ్‌తో వీరు తక్కువ కాలంలోనే భారీ ఆదాయ మైలురాళ్లను అందుకున్నారు. డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయడం కంటే, పద్ధతిగా ఎదగడమే మేలని వీరు నిరూపించారు. చండీగఢ్ వ్యూహాలతో బిజినెస్ విస్తరణఈ ఈవెంట్‌లో నెట్‌వర్కింగ్ అనేది చాలా కీలకంగా మారింది. యువ ఫౌండర్లు లాభాల బాటలో ఎలా నడవాలో మెంటార్లు గైడెన్స్ ఇస్తున్నారు. అనవసర ఖర్చులు తగ్గించుకుంటూ, కస్టమర్ల అవసరాలపైనే దృష్టి పెట్టాలని వారు నొక్కి చెబుతున్నారు. మార్కెట్ పరిస్థితులు ఎలా ఉన్నా చిన్న వ్యాపారాలు నిలదొక్కుకోవడానికి ఈ పద్ధతి బాగా ఉపయోగపడుతుంది.మొదటి రోజు ముగింపులో నేటి తరం ఎంటర్‌ప్రెన్యూర్లకు ఒక బలమైన సందేశం లభించింది. ప్రతిరోజూ చిన్న చిన్న అడుగులు వేస్తూ స్థిరంగా ముందుకు సాగితే విజయం ఖాయమని ఈ వేదిక చాటిచెప్పింది. కొత్తగా బిజినెస్ మొదలుపెట్టేవారు ఈ సలహాలను పాటిస్తూ తమ ప్రయాణాన్ని ప్రారంభించవచ్చు. ఇలాంటి ప్రాక్టికల్ ఐడియాలతో భారతీయ స్టార్టప్‌ల భవిష్యత్తు ఎంతో ఆశాజనకంగా కనిపిస్తోంది.

